క్లుప్తంగా

పల్లెనిద్రకు సిద్ధంకండి



మాట్లాడుతున్న వెంకటరమణ

జి.సిగడాం: ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో సమస్యల పరిష్కారానికి ఉద్దేశించిన పల్లెనిద్ర కార్యక్రమానికి కార్యకర్తలు సిద్ధంకావాలని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ పిలుపునిచ్చారు. గురువారం జి.సిగడాంలో ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 1 నుంచి పల్లెనిద్ర కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు పిల్లల శివకుమార్, నాయకులు గేదెల నారాయణరావు, టంకాల రామకృష్ణ, సత్యనారాయణ, ఇజ్జి గోవిందరావు పాల్గొన్నారు.

కళ్లను కాపాడుకోవాలి



శస్త్రచికిత్సకు బయలుదేరిన వృద్ధులు

రణస్థలం: నడివయస్సు వారికి పోషకాహారం లోపం వల్ల దృష్టిలోపం వస్తుందని, కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలని నేత్ర వైద్యురాలు ఎస్.కళ్యాణి అన్నారు. మండలంలో 16 మంది వృద్ధులను శస్త్రచికిత్సల నిమిత్తం శ్రీకాకుళం శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రికి గురువారం తరలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు, ఆపరేషన్లు, కళ్లద్దాలు, మందులు అందజేస్తున్నట్లు చెప్పారు.


అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఔదార్యం



సంచాంలో వీధి లైట్లు ఏర్పాటు చేస్తున్న సంస్థ ప్రతినిధులు

రణస్థలం: పైడిభీమవరంలోని అరబిందో ఫార్మా ఫౌండేషన్ సామాజిక కార్పొరేట్ బాధ్యతలో భాగంగా సంచాం పంచాయతీలో 100 ఎల్ఈడీ వీధి లైట్లను గురువారం ఏర్పాటు చేశారు. గ్రామస్తుల కోరిక మేరకు రూ.5లక్షలతో వీటిని కొనుగోలు చేశామన్నారు. వీధి లైట్లు ఏర్పాటు చేసినందుకు అరబిందో ఫార్మా యాజమాన్యం నిత్యానందరెడ్డి, శరత్‌చంద్రరెడ్డిలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ కె.కమలాకర్ రెడ్డి, గ్రామపెద్దలు రెడ్డి రాము, ఆనంద పాల్గొన్నారు.

నీలమ్మతల్లికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో నీలమ్మతల్లి

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలోని పెద్దబరాటంవీధి, గైనేటి వీధిలో వెలసిన నీలమ్మతల్లికి గురువారం పాలతో అభిషేకాలు చేశారు. అర్చకులు పెంట కిరణ్ శర్మ నేతృత్వంలో అమ్మవారికి ప్రత్యేక వస్త్రం, పూలతో అలంకరించారు. భక్తులు ముడ్రాట్లు సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు బరాటం సాయిరాజ్, పొన్నాడ రుషి, త్రిపురాన వరప్రసాద్, ఎ.రమణ, రామశంకర్ పాల్గొన్నారు.

మొండేటివీధిలో అన్నదానం



అన్న ప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని మొండేటి వీధిలో వినాయక, దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం మహాన్నదానం నిర్వహించారు. షిరిడిసాయి సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

భక్తిశ్రద్ధలతో గేర్వీ ఉర్సు ఉత్సవం



గేర్వీ ఉత్సవంలో ముస్లింలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని జి.టి.రోడ్డులో జామియా మసీదు వద్ద గురువారం గేర్వీ షరీఫ్ ఉర్సు ఉత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం జెండా ఆవిష్కరణ, మత బోధనలు జరిగాయి. కార్యక్రమంలో మతపెద్దలు, జామియా మసీదు యూత్ పాల్గొన్నారు.



జి.సిగడాం: టి.డి.వలసలో పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న నాయకులు



ఎచ్చెర్ల క్యాంపస్: వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ చిరంజీవి



రణస్థలం: వల్లభరావుపేటలో వైద్య సేవలు పరిశీలిస్తున్న పిన్నింటి సాయికుమార్

ప్రజల చెంతకే వైద్యసేవలు



గార: పోషకాహార కిట్లను అందజేస్తున్న ధర్మాన రామ్‌మనోహరనాయుడు

గార: ప్రజల వద్దకే నాణ్యమైన వైద్యాన్ని అందించడమే లక్ష్యమని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. గురువారం గార మండలం పూసర్లపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యరంగం బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘురాం, అరవల రామకృష్ణ, మార్పు పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: అదపాకలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గొర్లె శశికళ, ఎంపీటీసీ గంట్యాడ సత్యం మాట్లాడుతూ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తున్నారని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ఎచ్చెర్ల: సురక్ష శిబిరాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్ శశికళ

జి.సిగడాం: ప్రజారోగ్యమే జగనన్న ధ్యేయమని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ అన్నారు. గురువారం టంకాల దిగ్గువలస గ్రామ సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, సర్పంచ్‌లు టంకాల జగన్మోహిని, విక్రం కోటిబాబు, ఎంపీటీసీ సభ్యులు గేదెల నారాయణరావు, జిల్లా నాయకులు పిల్లల శివకుమార్, టంకాల రామకృష్ణంనాయుడు, టంకాల సత్యనారాయణ, వైద్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రతి రోగికి ఆరోగ్య సేవలు అందాలని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. భగీరథపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముద్దాడ శంకర్, విప్ బగ్గు రాజారావు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క కృష్ణమూర్తి, ఎంపీటీసీ కొమర సోమయ్య పాల్గొన్నారు.

రణస్థలం: పేద ప్రజల ఆరోగ్య ప్రదాత సీఎం జగన్ మోహన్ రెడ్డి అని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. వల్లభరావుపేట గ్రామ సచివాలయం వద్ద రావాడ పీహెచ్‌సీ వైద్యుడు ధర్మాన సుమన్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ టొంపల సీతారాం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, మహిళా విభాగం అధ్యక్షురాలు గురాన మానస, నాయకులు చిల్ల వెంకటరెడ్డి, మైలపల్లి కామరాజు, గురాన చిరంజీవి, కొత్తకొట్ల పరిషినాయుడు, మహంతి సత్యనారాయణ, కీర్తి మంగ, గడి బాబురావు, పిల్ల వాసు, గోవింద తదితరులు పాల్గొన్నారు.

19న జాతీయ శతాధిక కవి సమ్మేళనం

శ్రీకాకుళం కల్చరల్: శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో విజయవాడలోని గవర్నరుపేటలో శ్రీశ్రీ కళావేదికగా నవంబరు 19న జాతీయ శతాధిక కవి సమ్మేళనం జరుగుతుందని కళావేదిక రాష్ట్ర కార్యదర్శి, కవి మహ్మద్ రఫీ (ఈవేమన) తెలిపారు. ఈ మేరకు గురువారం శ్రీకాకుళం కేంద్ర గ్రంథాలయంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ ఉపాధ్యక్షులు హరిసర్వోత్తమ నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పూర్తి వివరాలకు 7893451307 నంబరును సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి బుర్రి కుమార్‌రాజు, జంధ్యాల శరత్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి వావిలపల్లి రాజారావు పాల్గొన్నారు.

బాల్ బ్యాడ్మింటన్ క్రీడాభివృద్ధికి కృషి

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లాలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడాభివృద్ధికి సహకారం అందజేస్తామని ఎంపీ కె.రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఇటీవలి జాతీయ, రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో విజేతలుగా నిలిచి పతకాలు సాధించిన క్రీడాకారులను, జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారుల బృందాన్ని ఎంపీ గురువారం తన కార్యాలయంలో అభినందించారు.

స్టార్ ఆఫ్ ఇండియా, స్టార్ ఆఫ్ ఆంధ్రా అవార్డులు సొంతం చేసుకున్న ముంత గాయత్రిని అభినందిస్తూ దేశానికి ప్రాతినిధ్యం వహించేస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పడాల భూదేవి, శిక్షకుడు ఎం.మధుసూధనరావు, రుప్ప కార్తీక్, కొర్ను రాంబాబు, రుప్ప నరసింహానాయుడు, వండాన రామారావు తదితరులు పాల్గొన్నారు.



పతకాలు సాధించిన క్రీడాకారులతో ఎంపీ

ఆర్‌బీకేల్లో ఈ–క్రాప్ జాబితాలు

జి.సిగడాం : రైతులు సాగు చేసే ప్రతి పంటకు ఈ–క్రాప్ నమోదు చేశామని రణస్థలం వ్యవసాయశాఖ ఏడీఏ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆనందపురం, పెంట రైతు భరోసా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఈ–క్రాప్ పంటల జాబితాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌కు సిబ్బంది సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు ముంతా హేమంత్‌కుమార్, తలచింతల కుసుమకుమారి పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: మండలంలోని తండేవలస రైతు భరోసా కేంద్రం వద్ద ఈ–క్రాప్ నమోదు జాబితా ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయాధికారి ఉషాకుమారి తెలిపారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే గ్రామసభలు నిర్వహించి ఈ నెల 29 వరకూ రైతుల నుంచి వినతులు స్వీకరిస్తామని చెప్పారు.



శ్రీకాకుళం రూరల్: తండేవలసలో ఈ–క్రాప్ జాబితా ఏర్పాటు చేసిన దృశ్యం

ఆర్ట్స్ కళాశాల విద్యార్థినులకు ఎన్‌సీసీ అవకాశం

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ(ఆర్ట్స్) కళాశాలలో చదువుతున్న బాలికలకు శుభవార్త. కొత్త విద్యా సంవత్సరంలో విద్యార్థినులకు నేషనల్ క్యాడెట్ కార్ప్స్(ఎన్‌సీసీ) ప్రవేశాలకు అవకాశం లభించింది. ఈ మేరకు 14వ ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అమిత్ బెనర్జీ అనుమతులు జారీ చేశారు. 14వ ఆంధ్రా పరిధిలో ఇప్పటి వరకు సీనియర్ డివిజన్ మాత్రమే ఉండగా ఇందులో కొంత శాతం బాలికలకు చాన్స్ కల్పించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనకు ఉన్నతాధికారులు సమ్మతించారు. వాణిజ్య విభాగశాస్త్ర గెస్ట్ ఫ్యాకల్టీ ఎస్.పావని పర్యవేక్షిస్తారని ప్రిన్సిపల్ చెప్పారు.

14వ ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ అమిత్ బెనర్జీ, కళాశాల ఎన్‌సీసీ సీనియర్ డివిజన్ అధికారి కెప్టెన్ డాక్టర్ వై.పోలినాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు.

వివేకంతో కూడిన తెగువ ప్రదర్శించాలి



స్టేషన్ ఆవరణలో అమరవీరుల ఫ్లెక్సీ ప్రదర్శిస్తున్న భాష్యం విద్యార్థినులు



ఎన్టీఆర్ మున్సిపల్ స్కూల్ విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎస్ఐ లక్ష్మి

శ్రీకాకుళం క్రైమ్ : విద్యార్థినులు, యువతులు లైంగిక దాడులనుంచి రక్షించుకోవడానికి వివేకంతో కూడిన తెగువ ప్రదర్శించాలని శ్రీకాకుళం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ బలివాడ గణేష్ పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల స్మారకోత్సవాల్లో భాగంగా ఎస్పీ జి.ఆర్.రాధిక ఆదేశాల మేరకు గురువారం భాష్యం స్కూల్ విద్యార్థినులతో ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బాలికలు, మహిళల రక్షణకు దిశా, పోక్సో, నిర్భయ వంటి చట్టాలున్నాయని, ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే తల్లిదండ్రులకు గానీ, పోలీసులకు గానీ, కళాశాల, స్కూల్ టీచర్లకు గానీ చెప్పాలని సూచించారు. పోలీసులకు చెబితే వివరాలు గోప్యంగా ఉంచి బాధిత బాలికలకు న్యాయం చేస్తామన్నారు. అనంతరం స్టేషన్ పరిసరాలు, సిబ్బంది విధివిధానాలు తెలియజేశారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ ఫ్లెక్సీలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఒకటో పట్టణ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఇష్టపడి చదవాలి..

శ్రీకాకుళం క్రైమ్ : ఇష్టపడి చదివితే ర్యాంకులు, విజయాలు వాటంతటవే వస్తాయని శ్రీకాకుళం రెండో పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె.లక్ష్మి అన్నారు. గురువారం ఎన్టీఆర్ మున్సిపల్ స్కూల్ విద్యార్థినులతో ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని.. అవాంతరాలు ఎదురైనా అలవోకగా దాటుకుని ముందుకెళ్లాలని అన్నారు. అనంతరం పలు చట్టాలపై అవగాహన కల్పించారు.

జేఎన్‌టీయూ ఈసీ మెంబర్‌గా దుప్పల



దుప్పల వెంకటరావు

ఎచ్చెర్ల క్యాంపస్/ శ్రీకాకుళం న్యూకాలనీ: విజయనగరం జేఎన్‌టీయూ పాలక మండలి సభ్యుడు(ఎడ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్)గా చిలకపాలెం లోని శ్రీ శివానీ ఇంజినీరింగ్ కళాశాల మేనేజ్‌మెంట్ సభ్యుడు దుప్పల వెంకటరావు నియమితులయ్యారు. ఈ మేరకు విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్యామలరావు ఉత్తర్వులు జారీచేశారు. విద్యా, సామాజిక, పారిశ్రామిక, మీడియా రంగాల్లో కొన్నేళ్లగా ఈయన సేవలు అందిస్తున్నారు. అనేక సార్లు గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలకు న్యాయం చేస్తానని, విద్యా ప్రగతికి కృషిచేస్తానని చెప్పారు. తనకు అవకాశం కల్పించడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీకాకుళం రూరల్: జేఎన్‌టీయూ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యునిగా ఎంపికైన దుప్పల వెంకటరావును గురజాడ విద్యాసంస్థల అధినేత జి.వి.స్వామినాయుడు గురువారం ఒక ప్రకటనలో అభినందించారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి



శివకుమార్ (ఫైల్)

రణస్థలం: మండలంలోని కొండములగాం పంచాయతీ ముక్తుంపురంలో అత్తవారికి ఇంటికి వచ్చిన బత్తిన శివకుమార్(41) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. జె.ఆర్.పురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖపట్నంలోని రామటాకీస్ ప్రాంతంలో నివాసముంటున్న శివకుమార్ దసరా పండగ కోసం ఈ నెల 24న ముక్తుంపురంలో అత్తవారింటికి వచ్చాడు. కుటుంబ సభ్యులతో సరదా గడిపి బుధవారం సాయింత్రం 4 గంటల సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. వెంటనే రణస్థలం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. ఈయనకు భార్య గౌతమి, ఇద్దరు కుమారులు ఉన్నారు. విశాఖ నుంచి కుటుంబ సభ్యులు వచ్చి గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని ఎస్సై జి.రాజేష్ తెలిపారు. మృతదేహాన్ని శవ పంచనామా నిమిత్తం శ్రీకాకుళం సర్వజనాసుపత్రికి తరలించారు. మృతికి గుండెపోటు కారణమై ఉంటుందని, పూర్తి నివేదిక వచ్చాక వెల్లడిస్తామని చెప్పారు.

ప్రపంచశాంతికి తోడ్పడాలి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: విద్యార్థులు ప్రపంచ శాంతికి తోడ్పడాలని లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షుడు పొన్నాడ రవి కుమార్ పిలుపునిచ్చారు. ఐక్యరాజ్య సమితి దినోత్సవం సందర్భంగా గురువారం లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో పీఎన్ కాలనీలో న్యూ సెంటర్ స్కూల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ నటుకుల మోహన్, జోన్ చైర్‌పర్సన్ డాక్టర్ బాడాన దేవభూషణరావు, కోశాధికారి శిల్లా మణి, ఎల్‌సీఐఎఫ్ కో–ఆర్డినేటర్ సీపాన రమేష్‌కుమార్, బ్లడ్ బ్యాంక్ మేనేజర్ సునీల్‌కుమార్, సీనియర్ మెంబర్ కామేష్, న్యూ సెంట్రల్ స్కూల్ యాజమాన్య ప్రతినిధులు పి.శ్రీకాంత్, బలివాడ మల్లేశ్వరరావు, పి.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ నాయకత్వంలోనే నడుస్తాం



మంత్రి మేరుగ నాగార్జునను కలిసిన వైఎస్సార్ సీపీ దళిత విభాగం నాయకులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): అంబేడ్కర్ కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో అమలుచేస్తూ సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ విభాగం జిల్లా అధ్యక్షుడు పొన్నాడ రుషి అన్నారు. సామాజిక సాధికార బస్సు యాత్రకు వచ్చిన రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డాక్టర్ మేరు నాగార్జునను స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఎస్సీ విభాగం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సాధికార బస్సు యాత్రలో దళితులంతా పాల్గొని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన నడుస్తామన్నారు. వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. మంత్రిని కలిసినవారిలో ముంజేటి కృష్ణ, కల్లేపల్లి రాంగోపాల్, మెరక సూర్యనారాయణ, జావాది శ్రీనివాస్, త్రినాథ్, శేఖర్, శ్రీను, గోవింద్, కొమ్ము గురువులు, అప్పలరాజు, చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ధర్మానకు సన్మానం

శ్రీకాకుళం రూరల్: జిల్లా కేంద్రంలోని కోడిరామ్మూర్తి స్టేడియం ఆధునీకరణకు నిధులు మంజూరు చేసినందుకు జిల్లా ఫ్యామిలీ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాన కృష్ణచంద్ గురువారం మంత్రి ధర్మాన ప్రసాదరావును మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. జిల్లాతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ముందుండే నాయకుడు మంత్రి ధర్మాన అని కొనియాడారు. ఈయనతో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు.



మంత్రి ధర్మాన ప్రసాదరావును సన్మానిస్తున్న దృశ్యం

సంక్షిప్తంగా..

నిరంతర సాధనతోనే విజయాలు



బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు, కోచ్‌లతో భీమశంకర్

శ్రీకాకుళం న్యూకాలనీ: క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావానికి నిరంతర సాధన తోడైతే విజయాలు సొంతమవుతాయని చైతన్య కో–ఆపరేటివ్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ జామి భీమశంకరరావు పేర్కొన్నారు. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లోని బిలాయ్‌లో జరిగిన జాతీయస్థాయి సబ్ జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలతోపాటు చిత్తూరు జిల్లా నగరి వేదికగా 8వ ఏపీ రాష్ట్రస్థాయి జూనియర్స్ (అండర్–19) బాలబాలికల చాంపియన్‌షిప్ పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులను గురువారం అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు వి.టి.నాయుడు, ఆర్.శ్రీనివాసరావు, కోచ్ ఎం.మధుసూదనరావు, ఆర్.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సేవలకు అంతరాయం రేపు

రణస్థలం: మండలంలోని రణస్థలం సబ్‌స్టేషన్ పరిధిలో లక్ష్మీనగర్, వెంకటేశ్వర కాలనీ, దన్నానపేట, రామతీర్థాల రోడ్డు, భావరాజుపాలెం, రణస్థలం గ్రామాలకు శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.భయ్యన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

స్టాక్‌మార్కెట్‌పై అవగాహన

ఎచ్చెర్ల క్యాంపస్: స్టాక్, షేర్ మార్కెటింగ్ డిపాజిట్లపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని డీసీఎస్ఎల్ ప్రాంతీయ మేనేజర్ వి.శివప్రసాద్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో గురువారం కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టాక్, షేర్ మార్కెటింగ్‌పై అవగాహన కల్పించారు. సెబీ, బీఎస్ఈ, సీడీఎస్ఎల్ సంస్థల పనితీరును వివరించారు. ట్రెండ్ ఆధారంగా లాభనష్టాలు ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ బి.అడ్డయ్య పాల్గొన్నారు.

నడకతో సంపూర్ణ ఆరోగ్యం

శ్రీకాకుళం అర్బన్: నడకతో సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందని, ప్రతిఒక్కరూ వయస్సుతో సంబంధం లేకుండా మీ ప్రాంతాల్లో ఉన్న వాకర్స్ క్లబ్స్‌లో చేరాలని వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్లు జి.ఇందిరాప్రసాద్, పి.జి.గుప్తా విజ్ఞప్తి చేశారు. గురువారం శ్రీకాకుళంలోని ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు శాసపు జోగినాయుడు అధ్యక్షతన సుంకరి ఆళ్వార్‌దాస్ జయంతి వేడుకల సన్నాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఆళ్వార్‌దాస్ జయంతి వేడుకలు ఈ నెల 31న నిర్వహించేందుకు ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్యక్రమంలో స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సత్వరమే సచివాలయ సేవలు అందాలి



రికార్డులు పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ రాఘువేంద్ర మీనా

రణస్థలం: గ్రామ సచివాలయంలో సేవలు ప్రజలకు సత్వరమే అందించాలని జిల్లా ట్రైనీ కలెక్టర్ రాఘువేంద్ర మీనా అన్నారు. అర్జునవలస, కోష్ఠ, పైడిభీమవరం గ్రామ సచివాలయాలను గురువారం సందర్శించారు. రికార్డులు పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

రణస్థలం: వర్షాభావంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెలమల రమణ, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ అమ్మన్నాయుడు కోరారు. గురువారం నగరంపాలెం, ఉప్పునివలస గ్రామాల్లో నీరు లేక ఎండిపోయిన, తెగుళ్లు వచ్చిన పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బొంతు శ్రీరాం, రైతులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి



వరి పంటను పరిశీలిస్తున్న సీఐటీయూ నాయకులు

ఎచ్చెర్ల క్యాంపస్: విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ప్రతిపాదన నిలిపివేయాలని, కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం ప్రారంభించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గురువారం చిలకపాలెంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు వత్తాసు పలుకుతోందని విమర్శించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కొర్ని శ్రీనివాసరావు, చౌదరి బాబ్జీ, సింహాద్రినాయుడు, చాపర వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



ఇచ్ఛాపురంలో గురువారం నిర్వహించిన సామాజిక సాధికార బస్సుయాత్రలో పాల్గొన్న మంత్రి సీదిరి అప్పలరాజు, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, కంబాల జోగులు, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, కార్పొరేషన్ చైర్మన్లు పేరాడ తిలక్, మామిడి శ్రీకాంత్ తదితరులు